# విశాల భారతి
తెలుగు దిన పత్రిక
epaper:vishalabharati.com


బుధవారం, హైదరాబాద్ 17.09.2025 | 24 క్యారెట్లు 9,88.300 | కిలో వెండి 1,20,000 | 30 °C | సంపుటి:3 | సంచిక:261

www.vishalabharati.com




## మెట్రోలో సెక్యూరిటీ గార్డులుగా ట్రాన్స్‌జెండర్ల నియామకం

**హైదరాబాద్:** నగరంలోని మెట్రో రైళ్లలో 20 మంది ట్రాన్స్‌జెండర్లను సెక్యూరిటీ గార్డులుగా ప్రభుత్వం నియమించింది. మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ గార్డులుగా వారికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియామక పత్రాలు అందించారు. సెక్యూరిటీ గార్డు నియామకాల కోసం దాదాపు 300 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతి, వారు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే సీఎం సంకల్పమన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామన్నారు. కష్టపడి పనిచేస్తే మీకే కాకుండా, ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా మంచి భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. ట్రాన్స్‌జెండర్లు.. ఈ సమాజానికి ఏమాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలి. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారు" అని మంత్రి పేర్కొన్నారు.



### ప్రభుత్వ సలహాదారుగా
## ఎన్వీఎస్ రెడ్డి

- మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి బదిలీ
- ఆయన స్థానంలో సర్ఫరాజ్ అహ్మద్
- ఎన్వీఎస్ రిటైర్ అయి 9ఏళ్లు
- పదవి రద్దు చేయాలని ప్రభుత్వం ఆర్డర్
- సలహాదారుగా పదవి ఇచ్చి బదిలీ
- ఆయన టెర్మ్ జూన్ 2025 వరకు
- 2017లో రీఅపాయింట్‌మెంట్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ప్రభుత్వం మెట్రోరైల్ ఎండీగా ఉన్న ఎన్వీఎస్ రెడ్డిని బదిలీ చేసింది. ఆయన స్థానంలో సర్ఫరాజ్ అహ్మద్ ను నియమించింది. ఎన్వీఎస్ రెడ్డి ఇప్పటికే రిటైర్ అయినందున ఆయనను సలహాదారుగా నియమించారు. అలాగే హెచ్‌ఎండీఏ సెక్రటరీగా కోట శ్రీవత్స, మహిళాశ శిశు సంక్షేమ డైరక్టర్ గా శృతి ఓజాను బదిలీ చేశారు. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ గా నల్లమోతు వేణు గోపాల్ రెడ్డి 2007 నుంచి కొనసాగుతున్నారు. ఆ పదవిని ఏర్పాటు చేసినప్పటి నుండి ఆయనే ఉన్నారు. నిర్వహిస్తున్నారు. 1983 బ్యాచ్ సివిల్ సర్వీసెస్

మిగతా 2లో

# తెలంగాణ మరువని రోజు

**సెప్టెంబర్ 17న తెలంగాణకు ప్రత్యేకం**

- ప్రాంతం భారత్ యూనియన్లో విలీనమైంది
- నిజాం పాలనలో ప్రజలు నలిగిపోయారు
- విస్నూరు రాంచంద్రారెడ్డి అరాచకాలు
- ప్రభుత్వం నుండి దేశ్ ముఖ్ బిరుదు
- ఆయన ఎన్నో ఆగడాలు చేశారు
- రాంచంద్రారెడ్డి పేరు మారుమోగిపోయింది
- పాల్గొన్న మంత్రులు, నాయకులు



Visnuru Deshmukh
Rapaka Venkata Ramachandra Reddy

Kousalya Devi
2nd wife of deshmukh



*తెలంగాణ చరిత్ర రాయాలంటే, అందులో భూస్వాముల దోపిడీ వ్యవస్థ కోసం చాలా పేజీలు కేటాయించాలి. నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు ఈ భూస్వాముల ఉక్కు పిడికిలిలో నలిగిపోయేవారు. నిజాం నిరంకుశ పాలనలో ఈ భూస్వామ్య వ్యవస్థ చాలా కీలకంగా పనిచేసేది. నిజాం ప్రభువుకు కళ్లు, చెవులు అన్నీ ఈ భూస్వాములే. అయితే, నిజాం నాటి కాలంలో వందలాది భూస్వాములు ఉన్నప్పటికీ, విసునూరు రాంచంద్రారెడ్డి పేరు మారుమోగిపోయేది. తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు రాంచంద్రారెడ్డి ఓ ప్రతీక. ప్రజలను అణిచివేసిన తీరుకు రాంచంద్రారెడ్డి నిదర్శనం.*

2



## అంధ విద్యార్థులకు
# కొత్త ఆశలు నింపిన సీఎం

- పథకాల అమలులో ప్రభుత్వం ముందడుగు
- అంధ విద్యార్థులకు అండగా నిలిచింది
- సంగీత వాయిద్య పరికరాలను పంపిణీ
- సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు
- విద్యార్థులను ఉత్సాహపరిచారు
- ప్రత్యక్ష వేదికపైనే పాటలు పాడారు
- పాల్గొన్న మంత్రులు, నాయకులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం, సంక్షేమ పథకాల అమలులో మరో ముందడుగు వేసింది. కరీంనగర్ జిల్లాలో ప్రత్యేకంగా అంధ విద్యార్థులకు.. సంగీత వాయిద్య పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, సంగీతంపై ఆసక్తి ఉన్న అంధ

మిగతా 3లో

# కేటీఆర్ అరెస్ట్ ఖాయం

- బీఆర్ఎస్‌పై రామ్మోహన్ రెడ్డి విమర్శలు
- నార్కోటిక్ సెంటర్ కు కేటీఆర్
- కేటీఆర్ పేరు ప్రస్తావించిన హీరోయిన్
- బీఆర్ఎస్‌లో ట్రబులు షూటర్
- కేసీఆర్ కొడుకునే పక్కను పెట్టే వ్యూహం
- నారా లోకేష్ కేటీఆర్ రహస్య భేటీ
- డీల్ కోసం కేటీఆర్, లోకేష్ భేటీ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

టీఆర్ఎస్ పార్టీ.. 2001వ సంవత్సరంలో పార్టీ స్థాపన జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు కేసీఆర్ పార్టీని నడుపుకుంటూ ముందుకు వచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రెండు పర్యాయాలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే గత అసెంబ్లీ

మిగతా 2లో



### టీజీపీఎస్సీని ముట్టడించిన
## తెలంగాణ జాగృతి

- రాష్ట్రంలో గ్రూప్ 1 వివాదం
- రేవంత్ సర్కారుకు తలనొప్పి
- మరల ఎగ్జామ్ నిర్వహించాలి
- జాబ్‌లు అమ్ముకున్నారని ఆరోపణలు
- ప్రధాన గేటు ఎదుట ఆందోళనలు
- అనేక లోపాలతో గ్రూప్ -1 పరీక్షలు
- జాబ్ లెస్ బోగస్ క్యాలెండర్ ప్రకటన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో ప్రస్తుతం గ్రూప్ 1 వివాదం రేవంత్ సర్కారుకు తలనొప్పిగా మారింది. దీనిపై మరల ఎగ్జామ్ నిర్వహించాలని అపోసిషన్ పార్టీలు పట్టపడుతున్నాయి. ముఖ్యంగా జాబ్ లను అమ్ముకున్నారని కూడా ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో.. తెలంగాణ జాగృతి నాయకులు మంగళవారం సుమారు 400 మంది జాగృతి కార్యకర్తలు, నాయకులు రెండు విడతలుగా టీజీపీఎస్సీని ముట్టడించి ప్రధాన గేటు ఎదుట ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు చేతపట్టి నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక లోపాలతో గ్రూప్ -1 పరీక్షలు నిర్వహించిన విషయాన్ని రాష్ట్ర హైకోర్టు ఎత్తి చూపిందన్నారు. అదేవిధంగా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలకు అన్యాయం చేసే జీవో నం.29

మిగతా 2లో

# రేవంత్ సర్కార్‌పై కుట్ర

- ప్రభుత్వాన్ని చుట్టుముట్టిన సమస్యలు
- ఒకేసారి కొన్ని వర్గాలు నిరసనలు
- అనుమానాలకు తెరలేపింది
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై కాలేజీలు
- మెట్రో సేవలపై ఎల్ అండ్ టీ
- బకాయిలు చెల్లించడం లేదు
- ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకే

2



## జీతం లక్ష..
# ఆస్తులు 200 కోట్లు



- ఏసీబీ ముమ్మర దాడులు
- సమాచారం వస్తే వాలిపోతున్నారు
- భయభ్రాంతులు నెలకున్నాయి
- అంబేద్కర్ కూడా ఈ కేసులో భాగం
- బృందాలు మంగళవారం సోదాలు
- ఇంట్లో రూ.2 కోట్లు నగదు గుర్తించారు
- గచ్చిబౌలిలో ఖరీదైన భవనం కూడా

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ ఇటీవల ముమ్మర దాడులు చేస్తోంది. ఎక్కడ లంచం డిమాండ్ లేదా అక్రమ ఆస్తుల సమాచారం వచ్చినా.. ఒక ఫోన్ కాల్ చేస్తే.. అక్కడే అధికారులు ప్రత్యక్షమవుతున్నారు. దీనివల్ల

మిగతా 2లో



## మా పిల్లల
# కడుపు కొట్టకండి

2

- రాష్ట్రంలో గ్రూప్ 1 ర్యాంకర్ల వివాదం
- తల్లిదండ్రుల మీడియా సమావేశం
- రూ.3 కోట్లు ఇచ్చి గ్రూప్ 1 ఉద్యోగాలు
- రూ.1700 కోట్ల స్కామ్ జరిగింది
- వివాదాన్ని రాజకీయం చేయొద్దు
- కొందరు నేతలు అసత్య ఆరోపణలు
- పాల ప్యాకెట్ కొనేందుకే పైసలు లేవు
- పూట గడవడమే కష్టంగా ఉంది

# మా పిల్లల కడుపు కొట్టకండి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

గ్రూప్ 1 మెయిన్స్ పేపర్లు రీవాల్యుయేషన్ చేయాలని, లేదంటే ఎగ్జామ్ మళ్లీ నిర్వహించాలని తెలంగాణ హైకోర్టు ఇటీవల తీర్పు వెల్లడించిన విషయం తెలిసిందే. రూ.3 కోట్లు ఇచ్చి గ్రూప్ 1 ఉద్యోగాలు సాధించారని ఆరోపణలు వచ్చాయి. రూ.1700 కోట్ల స్కామ్ జరిగిందని చాలా మంది అనడంతో సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో గ్రూప్ 1 ర్యాంకర్ల తల్లిదండ్రులు మాట్లాడారు. గ్రూప్ 1 పరీక్షల వివాదాన్ని రాజకీయం చేయ్యొద్దని ర్యాంకర్ల తల్లిదండ్రులు కోరారు. కొంతమంది నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆరోపణలు చేయడం కాదు.. వాటిని నిరూపించాలన్నారు. అప్పులు చేసి.. ఓ పూట తిని.. మరో పూట తినక రెక్కలు ముక్కలయ్యేలా.. తమ పిల్లలను కష్టపడి చదివించామని తెలిపారు. ఎన్నో త్యాగాలు చేసి చదివిపిస్తే.. రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నట్టుగా నిందలు వేయడం ఏంటని ప్రశ్నించారు. ఓ గ్రూప్ 1 ర్యాంకర్ తల్లి మాట్లాడుతూ.. తనకు ఏడుగు బిడ్డలు, బాబు ఉన్నాడని, కూలీ పనులు చేసుకుని వాళ్లను ప్రయోజకులను చేశానని తెలిపారు. కొందరు పిల్లలను పనికి పంపి.. ఒకరిని చదివిపించినట్టుగా వెల్లడించారు. పాల ప్యాకెట్ కొనేందుకే పైసలు లేవంటే.. రూ.3 కోట్లు ఇచ్చారని అనడం ఎంత వరకు కరెక్ట్ అన్నారు. పూట గడవడమే కష్టంగా ఉంటే ఎక్కడి నుంచి తెస్తాం సార్ డబ్బులు అని ప్రశ్నించారు. ఇప్పటికే రెండుసార్లు పరీక్షలు రద్దు చేశారని, మూడోసారి రద్దు చేస్తారా అని అడిగారు. వారి వయసు అయిపోతుందని పేర్కొన్నారు. పోస్టులను కొన్నామని పిల్లలను మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలపై ఎలాటి విచారణకైనా సిద్ధమేనని చెప్పారు. అన్ని పార్టీల నేతలు సహకరించి.. తమ బాధలు అర్థం చేసుకోవాలని కోరారు. ఎంతో కష్టపడి గ్రూప్ 1 ర్యాంక్ సాధించారని, హైకోర్టు తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తన భర్త చనిపోతే తక్కువ జీతానికి పని చేస్తున్నానని ఓ ర్యాంకర్ తల్లి ఆవేదన వ్యక్తం చేశఆరు. రూ.30 వేలు కూడా ఎప్పుడూ చూడలేదని, రూ. 3కోట్లకు ఉద్యోగం కొన్నట్టు నిరూపిస్తే.. తన మరణ శాసనం నేనే రాసుకుంటానని చెప్పారు. తమ అబ్బాయికి అలాంటి ఉద్యోగం కూడా వద్దు అన్నారు. రాత్రి పగలు లేకుండా కూలి పనులు చేసుకుని చదివించామని ఓ ర్యాంక్ తల్లి తెలిపింది. కొందరు తమ స్వార్థం కోసం గ్రూప్ 1 రాజకీయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.30లక్షల బ్యాంక్ బ్యాలెన్స్ కూడా చూడలేదని, అలాంటిది రూ.3 కోట్లు ఎక్కడి నుంచి తెచ్చి ఇస్తామని ప్రశ్నించారు.

# కేటీఆర్ అరెస్ట్ ఖాయం

**మొదటి పేజీ తరువాయి**

ఎన్నికల్లో పార్టీ ఓడిపోయినప్పటి నుంచి కేసీఆర్ ఫామ్ హౌజ్ కే ఎక్కువగా పరిమితం అయ్యారు. అప్పటి నుంచే అసలు సమస్యలు మొదలయ్యాయి.. అయితే కేసీఆర్ తర్వాత పార్టీలో టక్కున వినిపించే పేరు కేటీఆర్, హరీష్ రావు.. అప్పటి నుంచి వీరిద్దరే పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో బీఆర్ఎస్ నుంచి కవితను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే.. బీఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ తర్వాత ఆధిపత్యాన్ని చేపట్టాలని ఓ పెద్ద నేత తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను బెంగుళూరులోని నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో సెంటర్ కు పంపే వ్యూహం కూడా ఇప్పటికే పార్టీలో షురూ అయ్యిందని ఆయన సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ఈడీ ఆఫీస్ వద్ద ఓ సినీ హీరోయిన్ కేటీఆర్ పేరు ప్రస్తావించిన స్టేట్మెంట్ ఆధారంగా కుట్రలు జరుగుతున్నాయని సామ రామ్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్ తర్వాత పార్టీలో ఆధిపత్యాన్ని చెలాయించాలని ఓ పెద్ద నేత, ట్రబుల్ షూటర్ ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. పార్టీలో కేసీఆర్ కొడుకునే పక్కకు పెట్టే వ్యూహం జరుగుతోందని చెప్పారు. ఇప్పటికే కేసీఆర్ కుటుంబం నుండి కవితను బయటకు పంపారని అన్నారు. అన్ని అనుకున్నట్టే వాళ్ల ప్లాన్ విజయవంతంగా ముందుకు వెళ్తొందని సంచలన ఆరోపణలు చేశారు సామ రామ్మోహన్ రెడ్డి. పార్టీలో కేటీఆర్ పక్కన పెట్టి.. తన చేతుల్లోకి తీసుకోవాలనే వ్యూహాన్ని ఎవరు పన్నుతున్నారో త్వరలో బయట పడుతుందని ఆయన చెప్పారు. ఆ పెద్ద నేత, ట్రబుల్ షూటర్ వెనకాల బీజేపీ నేతలు ఉన్నారని చెప్పారు. బీజేపీ నేతలు, కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ లోతుగా అధ్యయనం చేసి చెప్పాలని అన్నారు. గతంలో తాను చాలా అంశాలు చెప్పినట్టు.. చెప్పినవన్నీ కూడా నిజం అయ్యాయని వ్యాఖ్యానించారు. నారా లోకేష్ కేటీఆర్ రహస్య భేటీ అయ్యారని చెప్పాను.. అది నిజం అయ్యిందని అన్నారు. బిజినెస్ డీల్ కోసం కేటీఆర్, లోకేష్ భేటీ అయ్యారని చెప్పారు. మూతపడ్డ ఫ్యాక్టరీ తిరిగి ఓపెన్ చేయడానికి డీల్ జరిగిందని అన్నారు. ఆ చర్చలు సానుకూలంగా సాగాయని టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి తెలిపారు.


# టీజీపీఎస్సీని ముట్టడించిన తెలంగాణ జాగృతి

**మొదటి పేజీ తరువాయి**

నుంచి మొదలుకొని ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, ఫలితాల ప్రకటన, మెయిన్స్ పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటన అన్నింటా ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపించిందన్నారు. నిరుద్యోగులకు అన్యాయం చేసేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని కొందరు గ్రూప్ -1 పోస్టులను అమ్మకానికి పెట్టినట్టుగా ప్రచారం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వం పంతానికి పోకుండా నిరుద్యోగులతో చర్చలు జరిపి వారు నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం జరిగేలా తదుపరి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నమ్మ బలికి నిలువునా ప్రభుత్వం నిరుద్యోగులను ముంచిందని జాగృతి నాయకులు మండిపడ్డారు. అసెంబ్లీలో జాబ్ లెస్ బోగస్ క్యాలెండర్ ప్రకటించి చేతులు దులుపుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత వరకు ఒక్క కొత్త నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించి దానికి అనుగుణంగా ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగిన తెలంగాణ జాగృతి నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఠాణాలకు తరలించారు. టీజీపీఎస్సీ గేటు ఎక్కేందుకు ప్రయత్నించిన నాయకులను లాఠీలతో కొట్టారు. అరెస్టు సమయంలో జరిగిన తోపులాటలో పలువురు జాగృతి నాయకులకు గాయాలయ్యాయి. అరెస్టు చేసిన తెలంగాణ జాగృతి నాయకులను నాంపల్లి, అబిడ్స్, గాంధీ నగర్, అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈక్రమంలో టీజీపీఎస్ ఆఫీస్ వద్ద తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది.

# ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి**



అధికారి అయిన ఆయన, మొత్తం 18 సంవత్సరాలకు పైగా ఈ పదవిలో ఉన్నారు . ఎన్వీఎస్ రిటైర్ అయి కూడా 9ఏళ్లు అవుతోంది. 2016లో రిటైర్మెంట్ తర్వాత మళ్లీ 2017లో రీఅపాయింట్‌మెంట్ అయ్యారు. 2025 మార్చిలో ఆయన పదవి రద్దు చేయాలని ప్రభుత్వం ఆర్డర్ జారీ చేసినప్పటికీ, ఏప్రిల్ 9న మళ్లీ ఒక సంవత్సరం పొడిగించారు. చివరికి ఇప్పుడు సలహాదారుగా పదవి ఇచ్చి బదిలీ చేసారు.

2007లో ఎచ్ఎమ్ఆర్ఎల్ ఏర్పాటు తర్వాత మొదటి ఎండీగా నియమితులయ్యారు. 69 కి.మీ. ఫేజ్-1 ప్రాజెక్ట్‌ను పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ మోడల్‌లో పూర్తి చేశారు. 2017 మార్చిలో మెట్రో సర్వీస్ ప్రారంభం నుంచి ఆయన నాయకత్వంలో 57 స్టేషన్లు, 3 కారిడార్లు (బ్లూ, రెడ్, గ్రీన్ లైన్‌లు) ఆపరేషన్‌లోకి వచ్చాయి. ప్రస్తుతం ఫేజ్-2 (లైన్ 4: జూబ్లీహిల్స్ నుంచి రంగారెడ్డి) ఓల్డ్ సిటీ విస్తరణలు (చార్మినార్, ఫలాక్‌నుమా) ఆయన పర్యవేక్షణలో జరుగుతున్నాయి. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హ్యామ్ఎల్) ఎండీగా కూడా పనిచేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మార్చి 27-28, 2025న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (ఎంఏయూడీ) డిపార్ట్‌మెంట్ ఆర్డర్ జారీ చేసి, 177 మంది రిటైర్డ్ అధికారుల పదవులు మార్చి 31, 2025తో రద్దు చేసింది. ఎన్వీఎస్ రెడ్డి కూడా ఈ జాబితాలో ఉన్నారు. ఇది రాజకీయ చర్చకు దారితీసింది, ఎందుకంటే ఆయన టెర్మ్ జూన్ 2025 వరకు ఉండాలని ముందు నిర్ణయించారు. మార్చి ఆర్డర్ తర్వాత కేవలం 10 రోజుల్లోనే, ఏప్రిల్ 9, 2025న తెలంగాణ ప్రభుత్వం కొత్త ఆర్డర్ జారీ చేసి, ఆయన పదవిని ఏప్రిల్ 1, 2025 నుంచి మరో సంవత్సరం పొడిగించింది. ఇది ఫేజ్-2 ప్రాజెక్టులు, ఎయిర్‌పోర్ట్ మెట్రో విస్తరణల కోసం తీసుకున్న నిర్ణయంగా ప్రభుత్వం చెప్పింది. ఇటీవల ఎల్ అండ్ టీ .. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు ఓ లేఖ రాసింది. తాము మెట్రోను నిర్వహించలేకపోతున్నామని.. నిర్వహణ పరంగా లాభాలు రావడం లేదని.. పెద్ద ఎత్తున నష్టాలు వస్తున్నాయని చెప్పింది. నిర్వహణ కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేయాలని కోరింది. గతంలో కూడా ఎల్ అండ్ టీ తాము తమ వాటాని అమ్మేస్తామని కూడా లేఖలు రాసింది. ఈ వివాదంతో పాటు.. మెట్రో విస్తరణ విషయంలో సర్వీసులో ఉండే అధికారిని నియమించాలనుకున్న ప్రభుత్వం ఎన్వీఎస్ రెడ్డిని సలహాదారుగా నియమించి.. సర్ఫరాజ్ అహ్మద్ ను ఆయన స్థానంలో నియమించింది.


విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
17.09.2025
హైదరాబాద్
2
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily
GENERAL NEWS


## ‘గాలుల విధ్వంసం’తోనే.. ఉత్తరాదిన బీభత్సం



ఇంటర్నెట్ డెస్క్: హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో తాజాగా కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. అయితే, ఈ అనూహ్య వర్షాలకు గాలుల విధ్వంసమే కారణమని వాతావరణశాఖ అధికారులు అంచనా వేశారు. పొడి పశ్చిమ గాలులు, తేమతో కూడిన తూర్పు గాలుల పరస్పర చర్య వల్లే భారీ వర్షాలు కురిశాయన్నారు. వీటి ప్రభావం మరో 24గంటలు ఉండవచ్చని అంచనా వేశారు. డెహ్రాడూన్‌లో రాత్రి కురిసిన భారీ వర్షాలకు పలువురు గల్లంతు కావడంతోపాటు దాదాపు 500 మంది చిక్కుకుపోయారు. హిమాచల్‌లోని మండీలో కొండచరియలు విరిగిపడి, వరదల్లో ఓ బస్సు కూడా కొట్టుకుపోయింది.

# తెలంగాణ మరువని రోజు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

అసలు ఈ రాంచంద్రారెడ్డికి నిజాం పాలకులు ఎందుకు అంత స్వేచ్ఛ ఇచ్చారు? ఆయనకున్న అధికారాలు ఏంటి? అన్న విషయాలు ఈ కథనం విపులంగా వివరిస్తుంది. సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం భారత్ యూనియన్లో విలీనమైన సందర్భంగా ఈ ప్రత్యేక కథనం మీ కోసం. సెప్టెంబరు 17 తెలంగాణ విమోచన దినం. అంటే 1948కి ముందు ఉన్న హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో కలిసిన రోజును తెలంగాణ విమోచన దినంగా పిలుస్తారు. నిజానికి 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి దేశానికి ఆంగ్లేయుల నుంచి స్వాతంత్ర్యం వచ్చింది. అప్పటికే ఉన్న ఎన్నో సంస్థానాలు, రాజ్యాలు భారత యూనియన్ లో కలిసిపోయాయి. ఒక్క హైదరాబాద్ తో పాటు, కశ్మీర్ రాజ్యాలు మాత్రమే భారత్‌లో కలిసేందుకు ముందుకు రాలేదు. ఫలితంగా హైదరాబాద్ రాష్ట్ర ప్రజలకు నిజాం రాజు నుంచి స్వాతంత్ర్యం రాలేదు. దేశమంతా ఆంగ్లేయులు, వివిధ పాలకుల నుంచి విముక్తి కలిగి స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటుండగా.. హైదరాబాద్‌లో మాత్రం ప్రజలు నిజాం ఏలుబడిలో ఇంకా పీడితులుగానే ఉండిపోయారు. హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్ర ఇస్లామిక్ రాజ్యంగా మార్చాలని ఏడో నిజాం ప్రయత్నించేవారు. లేదంటే హైదరాబాద్ ను పాకిస్థాన్ లో అయినా విలీనం చేయాలని భావించేవారు. భౌతికంగా అది సాధ్యం కాకపోయినప్పటికీ ఆయన ఆ దిశగా ప్రయత్నించారు.

**సైనిక చర్యతో నిజాం మెడలు వంచి..**

దీంతో భారత ప్రభుత్వంలో అప్పటి హోం మంత్రిగా ఉన్న సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ హైదరాబాద్ పై సైనిక చర్య చేపట్టింది. అలా 1948 సెప్టెంబర్ 13న భారత యూనియన్ సైన్యం నిజాం సంస్థానంలోకి ప్రవేశించింది. అలా భారత సేనల చొరబాటును నిజాం సైన్యం సమర్థంగా ఎదుర్కోలేకపోయింది. చివరికి 1948 సెప్టెంబర్ 17న నిజాం లొంగుబాటు కాక తప్పలేదు. 1948 సెప్టెంబర్ 18 నిజాం సంస్థానం అధికారికంగా భారత యూనియన్‌లో విలీనం అయింది. అందుకని సెప్టెంబరు 17న నిజాం లొంగుబాటుకు కారణంగా ఆ రోజును తెలంగాణ విమోచన దినంగా పరిగణిస్తూ వస్తున్నారు.

**రాంచంద్రారెడ్డి భూస్వామి మాత్రమే కాదు, దేశ్ ముఖ్ కూడా...**

నిజాం పాలనలో విస్నూరు రాంచంద్రారెడ్డి భూములు ఉన్న భూస్వామి మాత్రమే కాదు. ఆయన నిజాం ప్రభుత్వం నుండి “దేశ్ ముఖ్” అనే బిరుదును అందుకున్నారు. జనగామ జిల్లా, పాలకుర్తి మండలంలోని గ్రామం విసునూరు. రాంచంద్రారెడ్డి బాల్యం గురించి పూర్తి వివరాలు చారిత్రాత్మకంగా అందుబాటులో లేవు. కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో భాగంగా ఆయన చేసిన ఆగడాలు, దౌర్జన్యాల కారణంగా విస్నూరు రాంచంద్రారెడ్డి పేరు మారుమోగిపోయింది. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య వంటి వారు విస్నూరు రాంచంద్రారెడ్డికి వ్యతిరేకంగా పోరాడడం వల్ల ఆయన పేరు మరింత ప్రాచుర్యంలోకి వచ్చింది. నిజాం పాలకులు చాలా మంది భూస్వాములను తమ ప్రతినిధులుగా నియమించుకునేవారు. వారిలో కొందరికి దేశ్ ముఖ్ అని బిరుదును ప్రదానం చేసేవారు. “దేశ్ ముఖ్” అంటే ప్రాంతానికి అధిపతి అని అర్థం. నిజాం పాలకులు వారసత్వంగా, సామాజికంగా, ఆర్థికంగా, పలుకుబడి ఉన్న వారిని ఎంపిక చేసి వారిని దేశ్ ముఖ్లుగా నియమించుకునేవారు. వీరు నిజాం పాలనకు విధేయత చూపుతూ కొన్ని గ్రామాలు లేదా తాలూకాలకు అధిపతులుగా వ్యవహరిస్తారు. వీరు ప్రధానంగా మూడు రకాల విధులు నిర్వర్తిస్తారు. శిస్తు వసూలు: నిజాం ప్రభుత్వం తరపున దేశ్ ముఖ్లు ప్రజల నుండి పన్నులు వసూలు చేసే అధికారం ఉంది. ప్రజల నుండి వీరు పన్నులు వసూలు చేసి నిజాం ఖజానాకు పంపేవారు. విసునూరు రాంచంద్రారెడ్డి కూడా తన భూముల్లో పని చేసేవారి నుండి పెద్ద మొత్తంలో శిస్తును వసూలు చేసేవాడు. తగాదాల పరిష్కారం: పన్నులు వసూలుతో పాటు, స్థానికంగా ఏర్పడే గొడవలు, తగాదాలను పరిష్కరించే అధికారం నిజాం పాలకుల నుండి దేశ్ ముఖ్లకు ఇవ్వబడింది. ఈ విశేష అధికారాన్ని వినియోగించుకునే రాంచంద్రారెడ్డి పలు ఆగడాలకు పాల్పడేవాడు. రైతులను, కూలీలపై దౌర్జన్యం చేసేవాడు. వారి నుండి ఆస్తులను కాజేసేవాడు. ఇలా ఆ ప్రాంతంలోని భూమిని అంతటినీ తన గుప్పిట్లోకి తెచ్చుకున్నాడు.పోలీసు అధికారాలు: దేశ్ ముఖ్లకు సొంత సైన్యం ఉండేది. వీరికి రజాకార్లు తోడుగా ఉండేవారు. నిజాంకు గానీ, దేశ్ ముఖ్లకు గానీ ఎవరు ఎదురు తిరిగినా వారిని పట్టుకుని హింసించేవారు. అనేక గ్రామాలపై బడి దోచుకునేవారు. గ్రామాలకు గ్రామాలు తగులబెట్టేవారు. మహిళలపై అత్యాచారాలకు దిగేవారు. తమ మాట వినని వారిని భౌతికంగా మట్టుబెట్టేవారు. వారి శవాలు కూడా కనిపించకుండా చేసేవారు. ఇంతటి అధికారం కారణంగా విసునూరు రాంచంద్రారెడ్డి అనేక హింసాత్మక సంఘటనలకు కారణం అయ్యాడు. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ దేశ్ ముఖ్లు నిజాం పాలనలో ఓ భాగంగా ఉన్నారు. ప్రజలకు నేరుగా నిజాం నవాబులకు తమ కష్టాలు చెప్పుకునే అవకాశం లేదు. వీరి నుండి పన్నులు వచ్చేవి. శాంతిభద్రతలను దేశ్ ముఖ్లే చూసుకునేవారు. రజాకార్ల వ్యవస్థ కూడా నిజాంకు విధేయులుగా ఉండి, భూస్వాములకు అనుకూలంగా పని చేస్తూ ప్రజలపై హింసకు దిగేవారు. ఈ కారణంగా దేశ్ ముఖ్లు, భూస్వాములు ఆనాడు రెచ్చిపోయే పరిస్థితి ఉండేది.

**తీవ్ర అణిచివేతకు దిగిన రాంచంద్రారెడ్డి, తిరుగుబాటు చేసిన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య...**

నాటి నిజాం పాలనలో భూస్వామ్య ఆగడాలకు చిహ్నంగా విస్నూరు రాంచంద్రారెడ్డి ఉండేవారు. వేల ఎకరాలను ప్రజల నుండి లాక్కుని తన పేరును రాయించుకునేవారు. పండించిన పంటలను పన్ను పేరుతో అతని మనుషులు ఎత్తుకుపోయేవారు. ఇలాంటి పరిస్థితిలో చాకలి ఐలమ్మ, రాంచంద్రారెడ్డి పంపిన గుండాలను తరిమికొట్టి తన పంటను కాపాడుకున్నారు. ఈ సంఘటన ఎంతో మందికి స్ఫూర్తినిచ్చింది. ఈ సంఘటనతో చాలా మంది రాంచంద్రారెడ్డి దౌర్జన్యాలను వ్యతిరేకించడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే దొడ్డి కొమరయ్య రాంచంద్రారెడ్డి గుండాల కాల్పుల్లో మరణించారు. దీంతో ప్రజలు తీవ్ర ఆగ్రహంతో రాంచంద్రారెడ్డికి వ్యతిరేకంగా ఉద్యమించారు. వీరి పోరాట స్ఫూర్తితో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం పురుడుపోసుకుంది. ఇలా తీవ్ర అణిచివేతకు నిదర్శనంగా రాంచంద్రారెడ్డి ఓ వైపు నిలిస్తే, భూస్వామ్య వ్యవస్థ పతనం కూడా అతని ద్వారానే ప్రారంభం కావడం విశేషంగా చెప్పాలి. రాంచంద్రారెడ్డి నిరంకుశ వ్యవహారాన్ని కమ్యూనిస్టులు దేశవ్యాప్తంగా చూపెట్టే ప్రయత్నం చేశారు. రాంచంద్రారెడ్డికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, “మా భూములు మాకే” అన్న నినాదంతో పెద్ద పోరాటాన్నే నిర్వహించారు.

**రాంచంద్రారెడ్డే కాదు, ఆయన కుటుంబానిది కూడా..**

రాంచంద్రారెడ్డితో పాటు ఆయన భార్య జానకీ బాయి కూడా ఈ అణిచివేతలో భాగస్వాములుగా ఉన్నారని చరిత్రకారులు చెబుతారు. వెనుకబడిన వర్గాలను వేధించేవారని, వారి కుమారులు కూడా మహిళలపై అత్యాచారానికి దిగేవారని చెబుతారు. విస్నూరు దేశ్ ముఖ్ కుటుంబం మొత్తం ప్రజలను అణిచివేసే భూస్వామ్య వ్యవస్థగా నాడు పనిచేసినట్లు నాటి ఉద్యమకారులు చెబుతారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో విస్నూరు దేశ్ ముఖ్ పాలన ఓ కీలక ఘట్టంగా ఆవిష్కరించబడింది. అందుకే నేటికీ తెలంగాణ చరిత్రలోకి చూస్తే, విస్నూరు రాంచంద్రారెడ్డి వ్యవహారం చాలా ముఖ్యమైన ఘట్టాలుగా చెప్పబడతాయి.

# జీతం లక్ష.. ఆస్తులు 200 కోట్లు

**మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వ యంత్రాంగంలో భయభ్రాంతులు నెలకున్నాయి. తాజాగా విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ అంబేద్కర్ కూడా ఈ కేసులో భాగం అయ్యారు. అంబేద్కర్‌పై ఆరోపణలు చిన్నవి కావు. ఆయన నివాసం, కుటుంబ సభ్యుల ఇళ్లు, బంధువుల ఇళ్లలో ఏసీబీ బృందాలు మంగళవారం తెల్లవారుజామునే సోదాలు ప్రారంభించాయి. హైదారాబాద్ లోని ఇబ్రహీంబాగ్‌లో పనిచేస్తున్న ఈ అధికారి దగ్గర ఆదాయానికి మించిన ఆస్తులు ఉండటమే కాకుండా.. ఆయన బంధువుల ఇంట్లో రూ.2 కోట్లు నగదు గుర్తించారు అధికారులు. అంతేకాక, మూడు ప్లాట్లు.. గచ్చిబౌలిలో ఖరీదైన భవనం కూడా ఏసీబీ దృష్టికి వచ్చాయి. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ వెల్లడించిన వివరాలు చూస్తే.. ఆయన అవినీతి చిట్టా ఎంత విస్తృతమైందో అర్థమవుతుంది.

ఈ ఏడాది మొదటి ఎనిమిది నెలల్లోనే ఏసీబీ 179 కేసులు నమోదు చేసింది. వీటిలో 167 మంది ప్రభుత్వ ఉద్యోగులు వివిధ అవినీతి ఆరోపణలతో చిక్కుకున్నారు. ట్రాప్ కేసులు, క్రిమినల్ మిస్‌కండక్ట్, రహస్య దర్యాప్తులు



ఇలా విభిన్న రకాలుగా ఈ కేసులు కొనసాగుతున్నాయి. ఉదాహరణకు ఆగస్టు నెలలోనే 31 కేసులు వెలుగుచూశాయి. అందులో 22 మంది అధికారులపై చర్యలు తీసుకున్నారు. లంచం రూపంలో పట్టుబడిన మొత్తం రూ.2.82 లక్షలు కాగా.. ఇతర కేసుల్లో రూ.5.13 కోట్ల ఆస్తులు బయటపడ్డాయి. జనవరి నుంచి జూన్ 2025 వరకు 126 కేసులు నమోదు కాగా.. అందులో 125 ప్రభుత్వ అధికారులు అరెస్ట్ అయ్యారు. కొందరి వద్ద కోట్ల రూపాయల ఆస్తులు బయటపడటం, ఈ వ్యవస్థ ఎంత లోతుగా కూరుకుపోయిందో చెప్పవచ్చు. ఈ చర్యలు అవినీతి చేసే అధికారులకు ఒక్క హెచ్చరిక మాత్రమే కాదు.. ఒక సంకేతం కూడా. లంచం తీసుకున్నప్పుడు “చాలా చిన్న విషయం” అని భావించే వారు ఇప్పుడు “ఎప్పుడైనా ఏసీబీ తలుపు తడుతుంది” అనే భయంతో వణికిపోతున్నారు. ఒకసారి దొరికిన తర్వాత జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ఆస్తుల సీజ్, సస్పెన్షన్, అరెస్ట్, డిపార్ట్‌మెంటల్ విచారణలు, చివరికి ఉద్యోగం కోల్పోవడం వరకూ వెళ్తాయి. అంతేకాక.. కుటుంబ ప్రతిష్ట కూడా దెబ్బతింటుంది. ఇప్పటికే 2014 నుంచి 2024 వరకు దాదాపు 800 అవినీతి కేసులు తెలంగాణ ఏసీబీ దృష్టిలోకి వచ్చాయి. వాటిలో చాలావరకు డిపార్ట్ మెంటల్ ఎంక్వైరీలో భాగంగా జరిగాయి. ప్రజలు తమ హక్కులను వినియోగించి.. ఫిర్యాదులు చేసి, ఏసీబీ సహకారం పొందగలిగితే అవినీతి తగ్గిపోతుంది. అవినీతిని అరికట్టడమే కాకుండా.. న్యాయవ్యవస్థ పటిష్ఠంగా ఉండాలంటే ప్రాసిక్యూషన్ అనుమతులు త్వరగా ఇవ్వడం, శిక్షలు ఖరారు చేయడం అత్యంత అవసరం. అవినీతి నిరోధక శాఖ కాల్ చేయాలంటే.. ఈ నంబర్ 1064లో సంప్రదించవచ్చు.

# రేవంత్ సర్కార్‌పై కుట్ర

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ప్రభుత్వాన్ని ఇప్పుడు అనేక సమస్యలు చుట్టుముట్టినట్టు కనిపిస్తోంది. ఒకేసారి కొన్ని వర్గాలు నిరసనలు, ఆందోళనలకు దిగడం.. సేవలను నిలిపివేస్తామని చెప్పడం ఇప్పుడు పలు అనుమానాలకు తెరలేపింది. ముఖ్యంగా ఇప్పుడు తెలంగానలో కాలేజీలు తాము ఇక సేవలను కొనసాగించలేమని చెబుతూ ఇప్పటికే బంద్ నిర్వహించాయి. ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలంటూ డిమాండ్ చేశారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకపోతే కాలేజీలు మూసేస్తామని వార్నింగ్‌లు...**

రాష్ట్రంలో ప్రతిఏటా 12.50 లక్షల మంది ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందుతున్నారు. ఇందులో 5 లక్షల మంది కొత్తవాళ్ళు ఉంటారు. అన్ని కోర్సులకు కలిపి ఏటా 2 వేల 350 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీలకు ఎంత ర్యాంకు వచ్చినా పూర్తి ఫీజు రీయింబర్స్ చేస్తున్నారు. బీసీలకు మాత్రం 10 వేల లోపు ర్యాంకు వస్తేనే ఇంజనీరింగ్‌లో మొత్తం చెల్లిస్తున్నారు. ఆపై ర్యాంకులకు 35 వేలు మాత్రమే ఇస్తారు. అయితే ఇప్పటికే మంజూరైన 12 వందల కోట్లను వెంటనే విడుదల చేయాలన్నది కాలేజీల డిమాండ్.

**ఆరోగ్యశ్రీ సేవలను ఆపేస్తామన్న ప్రైవేట్ హాస్పిటల్స్...**

ఓ వైపు ఈ ఆందోళనలు కొనసాగుతున్న సమయంలోనే మరో సమస్య వచ్చింది. అదే ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేస్తామంటూ ప్రకటన. ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో.. తమ సేవలను నిలిపివేయనున్నట్లు ప్రైవేట్ నెట్ వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రకటించింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి ఈ సేవలను నిలిపివేయనున్నట్లు వెల్లడించింది. ఆరోగ్య శ్రీ సేవల ద్వారా ప్రైవేట్ ఆసుపత్రులకు 1400 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపింది.

**మెట్రో సేవలను కొనసాగించలేమన్న ఎల్ అండ్ టీ...**

ఇక మరో సమస్య.. హైదరాబాద్ మెట్రో. నగరం ఇటు చివర నుంచి అటు చివరకు సునాయసంగా ప్రయాణించేందుకు మెట్రో ఇప్పుడు ఎంతో అవసరం. కానీ మెట్రో సేవలను ఇక తాము కొనసాగించలేమంటోంది ఎల్ అండ్ టీ. ఇప్పటికే దీనికి సంబంధించి కేంద్రానికి లేఖ కూడా రాసింది. ఇప్పటికే ఆర్థికంగా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని.. ఇక తమ వల్ల కాదని చెబుతోంది ఎల్ అండ్ టీ. గత కొన్నాళ్లుగా వరుసగా నష్టాలు రావడం.. భారీ మొత్తంలో బకాయిలు పెండింగ్ ఉండటం వల్ల.. మెట్రో రైళ్లను నడపడం కష్టంగా ఉందని.. కొన్ని రోజుల క్రితమే ఎల్ అండ్ టీ కేంద్రానికి లేఖ రాసింది.

**ప్రభుత్వం బకాయిలు చెల్లించడం లేదన్న ఎల్ అండ్ టీ...**

ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు ఆలస్యం అవుతున్నాయి. ఇటు టికెట్‌లపై వచ్చే ఆదాయం రైళ్ల నిర్వహణకు చాలడం లేదు. దీంతో మెట్రో రైళ్లు నడపడం తమకు కష్టంగా ఉన్నట్లు నిర్మాణ కంపెనీ వెల్లడించింది. విద్యుత్ చార్జీలు, ఉద్యోగుల జీతాలు, నిర్వహణ ఖర్చులు, ఇతర ఖర్చులన్ని కలిసి ఆర్థికంగా భారంగా మారిందని చెబుతోంది. మెట్రో తొలి దశలోని తమ ఈక్విటీ వాటాను కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వానికి అమ్మేందుకు రెడీగా ఉన్నామని తెలిపింది.

**ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు వ్యూహాత్మకంగా కుట్ర జరుగుతుందా?**

అన్నీ బాగానే ఉన్నాయి. కానీ ఇవన్నీ ఒకేసారి జరగడంపై ఇప్పుడు అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇంతకాలం సైలెంట్‌గా ఉన్నవాళ్లు ఇప్పుడెందుకు గొంతెత్తున్నారు? ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు వ్యూహాత్మకంగా కుట్ర జరుగుతుందా? అనే అనుమానాలు మొదలయ్యాయి.

# అత్యాచారం.. హత్య?

## బ్రిడ్జి కింద మహిళ డెడ్ బాడీ

## అర్థ నగ్నంగా గుర్తింపు

**రాజేంద్రనగర్, విశాలభారతి:** గుర్తుతెలియని దుండగులు ఓ మహిళను అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసినట్లు తెలుస్తుంది. కలకలం సృష్టించిన ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిస్మత్పూర్ బ్రిడ్జి కింద మంగళవారం వెలుగు చూసింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో ఘటన స్థలానికి చేరుకొని యూస్టింతో వివరాలు సేకరించారు. మృత దేహం పై బట్టలు లేకపోవడం తో రేప్ చేసి హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు. చనిపోయిన మహిళ సుమారు 25 సంవత్సరాల వయసు ఉంటుందని భావిస్తున్నారు. సమీపంలో ఉన్న సీసీ కెమెరాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. రెండు మూడు రోజుల క్రితం హత్య జరిగి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**కాప్రా, విశాలభారతి:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డ్ వచ్చినా సందర్భంగా కాప్రా మండలానికి చెందిన 13 మందిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భగా వారికి అభినందనలు తెలిపారు. విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేయాలని ఇలాంటి అవార్డ్ లు మరెన్నో అందుకోవాలి అని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ నర్సింహా,స్కూల్ హెడ్ మాస్టర్ అరుణ కుమారి, మల్లాపూర్ కార్పొరేటర్ పొన్నాల దేవేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు

**మునుగోడు, విశాలభారతి:**

మునుగోడు గ్రామానికి చెందిన మెట్టు మారమ్మ మంగళవారం అనారోగ్యంతో మరణించింది విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు మారమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళలర్పించి తన ప్రగడ సానుభూతిని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యసరాణి యాదయ్య యసరాణి సైదులు యాట గౌరయ్య మెట్టు స్వామి తదితరులు పాల్గొన్నారు

# అంధ విద్యార్థులకు కొత్త ఆశలు నింపిన సీఎం

మొదటి పేజీ తరువాయి

విద్యార్థులకు ప్రభుత్వం తగిన శిక్షణ, అవకాశాలు కల్పించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులను ఉత్సాహపరిచారు.

**విద్యార్థుల ప్రతిభకు సీఎం ఫిదా...**

సంగీత పరికరాలను అందుకున్న విద్యార్థులు.. ప్రత్యక్ష వేదికపైనే పాటలు పాడి వినిపించారు. వారి స్వరాలు వినిపించినప్పుడు సభలో ఉన్న వారందరూ కరతాళధ్వనులతో అభినందించారు. ముఖ్యమంత్రి విద్యార్థుల గాత్ర నైపుణ్యాన్ని ప్రశంసిస్తూ, శారీరక సమస్యలు ఉన్నప్పటికీ ప్రతిభతో ముందుకు రావచ్చని రుజువు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు పాడిన పాటలను ప్రత్యేకంగా సీడీ రూపంలో తయారు చేసి, ఆ సీడీని ముఖ్యమంత్రి, మంత్రులు ఆవిష్కరించారు.

**మంత్రుల సందేశం...**

మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. సంగీతం ఒక సాధన, అది కేవలం వినోదం మాత్రమే కాకుండా మనసుకు, ఆత్మకు శాంతి ఇచ్చే శక్తి కలిగివుంటుందని అన్నారు. అంధ విద్యార్థులు ఈ రంగంలో సాధన చేస్తే భవిష్యత్తులో గొప్ప గాయకులు, సంగీతకారులు కావచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు.

**ప్రజా ప్రతినిధులు హాజరు...**

ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తదితరులు పాల్గొన్నారు. అందరూ కలసి అంధ



విద్యార్థులకు ఉత్సాహం కల్పిస్తూ, భవిష్యత్తులో పెద్ద వేదికలపై వారు ప్రదర్శనలు ఇవ్వాలని ఆకాంక్షించారు.

**ప్రభుత్వం కట్టుబాటు...**

ముఖ్యమంత్రి మాట్లాడుతూ .. విద్య, కళలు, ఉపాధి రంగాలలో ప్రతిఒక్కరికీ అవకాశాలు కల్పిస్తాం. అంధ విద్యార్థులు కూడా ప్రతిభ చూపేందుకు అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆయన సూచనల మేరకు, అంధ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా శిబిరాలు, స్కాలర్‌షిప్‌లు, వేదికలు కల్పించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కరీంనగర్‌లో జరిగిన ఈ కార్యక్రమం అంధ విద్యార్థులకు కొత్త ఆశలు నింపింది. సంగీత వాయిద్యాలను అందించిన ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ, మరింత కష్టపడి రాణించాలని విద్యార్థులు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఇచ్చిన హామీలు అమలు అయితే, భవిష్యత్తులో తెలంగాణ నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అంధ గాయకులు, సంగీతకారులు వెలువడే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.




## స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవం ప్రారంభం

### అవగాహన, శ్రమదాన కార్యక్రమాలపై దృష్టి

**వలిగొండ, విశాలభారతి:**

కేంద్ర త్రాగు నీరు, పరిశుద్ధ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు "స్వచ్ఛతోశ్వం" నినాదంతో స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వలిగొండ మండల పరిషత్ కార్యాలయంలో సమన్వయ సమావేశం జరిగింది. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు, A.P.O, A.P.M, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా శ్రమదానాలు, పిచ్చిమొక్కలు, గడ్డి మొక్కల తొలగింపు, తడి%-%పొడి చెత్త నిర్వహణపై ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. వాడిపడేసిన వస్తువులను కళాత్మకంగా పునర్వినియోగంలోకి తెచ్చే వస్తువులను విద్యార్థులు, మహిళా సంఘ సభ్యులు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా తయారు చేయించాలని సూచించారు. అలాగే పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, రక్షణ కిట్ల పంపిణీ, స్వచ్ఛతా ర్యాలీలు, రన్స్, మానవహారం, ప్రతిజ్ఞా కార్యక్రమాలు, వ్యాసరచన, కవితా, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నారు. చెత్త పేరుకుపోయిన సమస్యాత్మక ప్రదేశాలను శుభ్రం చేసే కార్యక్రమాలను కూడా చేపడతామని మండల అభివృద్ధి అధికారి శ్రీ జి. జలంధర్ తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం



**మునుగోడు, విశాలభారతి:**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీ యుగంధర్ రెడ్డి, మండల విద్యాధికారి తల్లమల్ల మల్లేశం, జిహెచ్ఎం. కే బాల ప్రసాద్,వి.రాధిక, సిహెచ్.వెంకటయ్య, జే.బాలరాజు మండలంలో ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎన్నికైన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవంతో కూడుకున్న వృత్తి అని ఉపాధ్యాయుడు విలువలతో కూడిన విద్యను అందించినప్పుడు దేశంలో గొప్ప గొప్ప విద్యావేత్తలుగా సైంటిస్టులుగా దేశానికి ఉపయోగపడే పౌరులుగా రూపొందుతారని అన్నారు. మండల మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం మాట్లాడుతూ ఈ సంవత్సరం మును గోడు మండలంలో అత్యధికంగా విద్యార్థుల నమోదు జరిగిందని దానికి ఉపాధ్యాయులు గొప్పగా కృషి చేశారన్నారు. విద్యార్థులకు వారికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వారి విద్యా భివృద్ధికి కృషి చేయాలని ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎన్నికైన వారి యొక్క గురుతర బాధ్యత ఇంకా పెరిగిందని కాబట్టి నిరంతరం విద్యాభివృద్ధికి పాటుపడుతూ సమాజానికి ఉత్తమ పౌరులను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నిక అయిన ఎండి.రఫీ, ఎండి.హసన్ హలీ, ఎస్ నరేష్, పి. కోటేశ్వరరావు, కే. లింగమ్మ, సిహెచ్. మయూరి, జే.ధనలక్ష్మి, ఎస్.కే.వాలీభాషా, ఎం.మురళి, జే.ధనలక్ష్మి, కె.జ్యోతి, ఏ.సత్య నారాయణ, సీ.రామకృష్ణ, యెన్.యుగంధర్ రెడ్డి, ఎం.మల్లేశం, వజ్రా షేక్,విశాలాక్షి, జే. చంద్రమౌళి, బి. అంజయ్య లను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా 2025- 26 విద్యా సంవత్సరంలో అత్యధికంగా విద్యార్థుల నమోదు పెంచినందుకు మండల విద్యా విభాగం నుండి జడ్పీహెచ్ఎస్ మునుగోడు, ఎంపీపీ ఎస్ మునుగోడు, యుపిఎస్ పులిపలుపుల, జెడ్పిహెచ్ఎస్ కోరటికల్ పాఠశాలల ప్రధానో పాధ్యాయులను మరియు ఉపాధ్యాయ బృం దాలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో PRTU TS ఉపాధ్యాయ సంఘం నుండి PRTU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు తిరందాసు సత్తయ్య, మండల అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్ పాషా, ప్రధాన కార్యదర్శి మేకల అన్నపురెడ్డి, TSUTF జిల్లా కార్యదర్శి గేర నరసింహ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అణిచివేస్తున్నారు

### GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి

**ఎల్బీనగర్, విశాలభారతి:**

మన్సూరాబాద్ డివిజన్ బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు డివిజన్లోని నాయకులు మరియు విమోచన దినోత్సవ కన్వీనర్లతో 17 నుండి 2వ తేదీ వరకు సేవాపక్షం కారేశాల కార్యక్రమం డివిజన్ స్థాయి కార్యక్రమాల నిర్వహణ గురించి GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని చర్చించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం మన చరిత్రలో ఒక మహత్తర ఘట్టం, ఇది స్వాతంత్ర్యం తర్వాత కూడా నిజమైన స్వేచ్ఛ కోసం చేసిన పోరాటాన్ని గుర్తు చేస్తుంది అన్నారు. తెలంగాణ ప్రజల త్యాగాలు, పోరాటాలు లేకపోతే నేడు మనకు వచ్చిన స్వేచ్ఛ, అభివృద్ధి సాధ్యమయ్యేది కాదని గుర్తు చేశారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జరుగుతున్న సేవా పక్షం కార్యక్రమాలు సమాజానికి సేవ చేయాలనే మహోన్నత సంకల్పాన్ని ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు.యువత, కార్యకర్తలు ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ, సమాజంలో మార్పు తేవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.గాంధీజీ ఆలోచనల ప్రకారం అక్టోబర్ 2 వరకు జరిగే ఈ సేవా కార్యక్రమాలు, ప్రజా సేవనే మన ప్రధాన ధర్మంగా గుర్తు చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సేవ పక్షం జిల్లా కన్వీనర్ నూకల పద్మా రెడ్డి,డివిజన్ సేవాపక్ష కన్వీనర్ లింగా చారి, డివిజన్ స్థాయి నాయకులు, యువమోర్చా నాయకులు,మహిళా మోర్చా సభ్యులు,బూత్ కమిటీ ఇంచార్జ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు చిరు సన్మానం


**దేవరుప్పుల, విశాలభారతి:**

మండలం సింగరాజుపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సుచిత్రా ఆనంద్ గారి అధ్యక్షతన జరిగిన సమావేశం లో మండల స్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు శ్రీమతి పసునూరి శ్రీదేవి, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు. అంజయ్య బాస్కుల , హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు. ఇద్దరిని, గౌరవార్థము గా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలతో చిరు సన్మానం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందినందుకు ఆచార్యదేవోభవ అన్న మాటకు విలువ కలిగించినట్టుగా అనిపించిందని ఈ సందర్భంగా మా ఉపాధ్యాయులందరికీ ఎనలేని సంతోషంగా ఉందని మా ఉపాధ్యాయులందరికీ బాధ్యత మరింత పెరిగిందని ఇంకా మరింత అంకిత భావం తో పిల్లల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని , పాఠశాల బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిరంజనీ, ఎం.ప్రవీణ, శారద, సునీత, పి.ఎల్లయ్య, ఎస్.రాములు పాల్గొన్నారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

**తొర్రూరు, విశాలభారతి:**

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని టీ జి ఎస్ ఆర్ టి సి బీసీ ఉద్యోగుల సంఘం వరంగల్ రీజియన్ అధ్యక్షులు గొలనకొండ వేణు, రీజియన్ కార్యదర్శి మాదారపు సాంబయ్యలు డిమాండ్ చేశారు. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఎదుట టీజీఎస్ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం డిపో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఆర్టీసీ సంస్థలో బీసీ ఉద్యోగులంతా ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంస్థ అధికారులు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల హామీ మేరకు... ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం, వేతన సవరణలు, కొత్త బస్సుల కొనుగోలు, యూనియన్ల పునరుద్ధరణ తదితర డిమాండ్లను వెంటనే నెరవేర్చాలన్నారు.ఆర్టీసీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన వేతనాలు అందించాలని, రెండు పీఆర్సీ బకాయిలు చెల్లించాలని, వచ్చే పీఆర్సీలో ఆర్టీసీ కార్మికులను చేర్చాలన్నారు.ఆర్టీసీ బస్సులను



ఆధునికరించాలని కోరారు. టీజీఎస్ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షురాలిగా గన్నోజు శ్రీలత,ప్రధాన కార్యదర్శిగా శనిగరం వెంకన్న , వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిట్యాల వనజ, వర్దెల్లి యాకయ్య, ఉపాధ్యక్షులుగా సింగారపు యాకన్న, చింతం రమేష్ కుమార్, ప్రధాన సలహాదారులుగా సుధగాని మల్లికార్జున్, దీకొండ వెంకటయ్య, బండారి వీరస్వామి, ఎంకే రావు, గడల రమేష్, గ్యారేజీ సెక్రటరీగా గట్టు భాస్కర్, జాయింట్ సెక్రటరీలు రావుల సత్తయ్య, పసులేటి నిర్మల, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శ్రీరాముల స్వప్న, మేడి రాజు, సహాయ కార్యదర్శి టి. ధనుంజయ్, ప్రచార కార్యదర్శి ఆర్. కవిత, మీడియా కార్యదర్శి మారిపెల్లి గోపి, కోశాధికారి కమ్మగాని సంపత్ కుమార్ మరియు కమిటీ మెంబర్లుగా ఎం. వెంకన్న, జేకే. చారీ, ఏ. రవీందర్, జి. ఉమ, వి. రాజేశ్వరి, ఏ. విశ్వతేజ, కే. అరవింద్, జే. మాధవి, ఎన్. సతీష్, పి. సుధీర్ తదితరులు ఎన్నికయ్యారు .

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం
17.09.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com





## మాతృశ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థికి బంగారు పథకం

**చౌటుప్పల్, విశాలభారతి:**

మున్సిపల్ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని బొమ్మకంటి పూజ (బీకాం కంప్యూటర్స్) డిగ్రీ స్థాయిలో బంగారు పథకం సాధించారు. నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఈనెల 15వ తేదీన నిర్వహించిన స్నాతకోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో మంగళవారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బంగారు పథకం సాధించిన బొమ్మకంటి పూజను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్య అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. మహేందర్ రెడ్డి అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆర్థికసాయం అందజేసిన బత్తుల విప్లవ్ గౌడ్

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలో 14 వార్డులో వారం రోజుల క్రితం ఇటీవల అకాల మరణం చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ వారి అన్న పబ్బు శివ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్. తదనంతరం వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకొని వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 20 వేల రూపాయలు నగదు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్,మాజీ కౌన్సిలర్ సందగల్ల విజయసతీష్ గౌడ్,తూర్పునూరి రవి గౌడ్,చెరుకు రాజు గౌడ్,ఉడుగు నరసింహ గౌడ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఫోటో ఎక్స్పో పోస్టర్ను ఆవిష్కరించి సీఐ

### ఫోటో ఎక్స్పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### తోర్పునూరి సాయిలు ఫోటో అండ్ వీడియో గ్రఫీ సంఘం మండల అధ్యక్షులు

**చౌటుప్పల్, విశాలభారతి:**

హైదరాబాదులో ఈనెల 19,20,21 తేదీలలో మూడు రోజులపాటు జరగనున్న హైదరాబాద్ లో ఫోటో ఎక్స్పో నార్సింగ్ ఓం కన్వెన్షన్ హాల్ లో జరగనుందని ఫోటో & వీడియో గ్రఫి అధ్యక్షులు తోర్పునూరు సాయిలు తెలిపారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ హైదరాబాద్ ఫోటో ఎక్స్పోలో ఫొటోస్,వీడియో సంబంధించిన పరికరాలు,ఫెస్టివల్,వర్క్ షాప్స్,అవార్డ్స్ తదితర కార్యక్రమాలు జరగనున్నాయని, ఫోటో ఎక్స్పోలో మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త టెక్నాలజీ అందించే విధంగా హైదరాబాద్ ఫోటో ఎక్స్పోలో ప్రదర్శించడం జరుగుతుందని అయన అన్నారు. హైదరాబాద్ ఫోటో ఎక్స్పో కార్యక్రమంలో ఫోటో& వీడియో గ్రాఫర్స్ అందరూ పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏ సిఎస్ మాజీ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ఫోటో వీడియో గ్రఫి జిల్లా ఉపాధ్యక్షులు యజ్ఞమాచారి,మండల ప్రధాన కార్యదర్శి సుక్క స్వామి,సహాయ కార్యదర్శి రోషన,రాఘవేందర్ గౌడ్, చింతల గణేష్,మెట్టు రామచంద్ర రెడ్డి,ఉడుగు రమేష్ గౌడ్,పగడాల శంకర్,ఎర్ర శివకుమార్,భారత మధు,జక్క చల్మంద రెడ్డి,జంగారెడ్డి,పల్లెర్ల సుజిక్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## దార్ల శ్రీనివాసాచారికి విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కారం...

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ దార్ల శ్రీనివాసాచారికి విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కారం లభించింది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో జరిగిన శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం%-%2025లో ఈ అవార్డు ప్రదానం చేశారు. రెండు దశాబ్దాలుగా జర్నలిజంలో కొనసాగుతున్న ఆయన సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అభివృద్ధిలో విశేష కృషి చేస్తున్నారు.

## సిపిఐ జాతీయ కార్యదర్శిని కలిసిన అజ్మీర హరి సింగ్ నాయక్

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**



మగ్దుమ్ భవన్ సిపిఐ పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజు సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ అజిత్ పాషాని సిపిఐ అబ్దుల్లాపూర్‌మెట్టు మండల్ కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# అమరుల ఆశయాలను కొనసాగిద్దాం

### అబ్దుల్లా పూర్ మెట్ మండలం సిపిఐ పార్టీ నాయకులు పిలుపు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి**



: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బలి అయిన అమరుల ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి పిలుపునిచ్చారు. సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో వీరు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మం, బిక్షం విగ్రహాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో పార్టీ జెండాను ఆందోజు రవీంద్ర చారి ఎగరవేయగా, జన్నరంలో ముత్యాల యాదిరెడ్డి జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న అన్యాయాలు, దొరల అహంకారం, మహిళలపై జరిగిన దౌర్జన్యాలకే రైతాంగ సాయుధ పోరాటం సమాధానం ఇచ్చిందని తెలిపారు. ఈ పోరాటం మతాల మధ్య పంచాదిగా కాకుండా, తెలంగాణ అస్తిత్వం కోసం, ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటం. రైతాంగ సాయుధ పోరాటం చరిత్రలో చెరగని పోరాటం. యువతరం అమరుల త్యాగగాథలను తెలుసుకొని, వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలి" అని వారు పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్, సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ మంజుల ఆధ్వర్యంలో ఆమనిగంటి వెంకన్న, వేణుగోపాల చారి, యాదగిరి , రమేష్ నాయక్ ప్రియా, బిక్షపతి, ఆటో రాములు, ఏనుగంటి లక్ష్మి, చీరాల లక్ష్మి, వాసిరెడ్డి లక్ష్మి, అన్నపూర్ణ, సాయిలు, లక్ష్మణ్, నారాయణ, బుజ్జి, జ్యోతి, విమల తదితరులు పాల్గొన్నారు.

## టీ.జీ.ఎస్ ఆర్.టి.సి ఆధ్వర్యంలో యాత్ర దానం

### ఆర్.టి.సీ సేవలను ప్రజలు సద్వినియోగపరచుకోవాలి

### కాలనీ బస్ ఆఫీసర్లకు సమావేశం

### యాత్ర దానంపై కాలనీలలో విస్తృత స్థాయిలో ప్రచారం

**సికింద్రాబాద్,విశాలభారతి:**



టీజీఎస్ఆర్ టి సి సేవలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాలనీ బస్సు ఆఫీసర్లకు రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ.శ్రీధర్ సూచించడం జరిగినది ప్రజలందరికీ సామాజిక బాధ్యతతో వినూత్న ఆలోచనతో ఇటీవల ప్రారంభించిన యాత్ర దానం అనేది "మానవ సంబంధాల వారధి మానవత్వపు బహుమతి" అనే నినాదంతో ముందుకు సాగాలని ప్రజలకు కోరడం జరిగినది సమాజంలో అనేకమంది ఔస్తాహికులు పలు రకాల దానాలు చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. అదేవిధంగా యాత్ర దానంతో అభాగ్యులకు నిరాశ్రయు లు, వృద్ధులకు, దివ్యాంగులకు, పాఠశాల విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థులకు గురుకులాల్లో చదువుకునే పేద విద్యార్థులకు విజ్ఞాన యాత్ర లతోపాటు పర్యాటక ప్రాంతాలు ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు సందర్శించడానికి టిజిఎస్ఆర్.టి.సి రాణిగంజ్ డిపో వివిధ రకాల ప్యాకేజీలు రూపొందించామని తెలిపారు. వీటితో పాటు పెళ్లిళ్ల శుభకార్యాలకు అద్దె బస్సుల బుకింగ్ కార్గో సేవలపై అవగాహన కల్పించాలని కాలనీ బస్సు ఆఫీసర్లకు ఆదేశించారు. ఎవరైనా వ్యక్తులు తమ సంతోషకరమైన ప్రత్యేకమైన ఆనందకరమైన రోజులలో అనగా పుట్టినరోజు వివాహ వార్షికోత్సవాల రోజులలో పెద్దల జ్ఞాపకార్థం సమయాలలో ఔస్థాయికులైన ప్రజాప్రతినిధులు ఎన్ఆర్ఐలు కార్పొరేట్ సంస్థలు ఎన్ జిఓ లు, లైన్స్ క్లబ్ లాంటి స్వచ్ఛంద సేవ సంస్థలు కుల సంఘాలు ఎవరైనా ఈ యాత్ర దానం చేయవచ్చును అనాథలు నీరాశ్రాయులైన వృద్ధులకు దివ్యాంగులకు విద్యార్థులకు ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు పర్యటన ప్రాంతాల కు విహారయాత్రలకు యాత్ర దానంతో వారికి కూడా మానసిక ఆనందాన్ని కల్పిస్తూ వారికి కూడా దైవ క్షేత్రాల దర్శనం కలిగించి ఆ పుణ్య కార్యక్రమంలో తాము కూడా పాలుపంచుకోవాలని కోరడం జరిగినది. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959226147.



## మాతృశ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థికి బంగారు పథకం

**చౌటుప్పల్, విశాలభారతి:**

మున్సిపల్ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని బొమ్మకంటి పూజ (బీకాం కంప్యూటర్స్) డిగ్రీ స్థాయిలో బంగారు పథకం సాధించారు. నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఈనెల 15వ తేదీన నిర్వహించిన స్నాతకోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో మంగళవారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బంగారు పథకం సాధించిన బొమ్మకంటి పూజను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్య అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. మహేందర్ రెడ్డి అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**కాప్రా, విశాలభారతి:**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డ్ వచ్చినా సందర్భంగా కాప్రా మండలానికి చెందిన 13 మందిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భగా వారికి అభినందనలు తెలిపారు. విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేయాలని ఇలాంటి అవార్డ్ లు మరెన్నో అందుకోవాలి అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ నర్సింహా,స్కూల్ హెడ్ మాస్టర్ అరుణ కుమారి, మల్లాపూర్ కార్పొరేటర్ పొన్నాల దేవేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పేదల ఇండ్లపై బుల్డోజర్

### కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోసిన బాధితులు

### తమ ఇల్లు కూలిస్తే చస్తామంటూ.. పెట్రోల్ పోసుకున్న యువకుడు..

### అధికార పార్టీ నాయకులు 3 లక్షలు డిమాండ్ చేస్తున్నారని బాధితుల అరోపన..

**మేడిపల్లి, విశాలభారతి:**



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ సర్వే నెం 199 వీకర్ సెక్షన్ కాలనీ లో రెవెన్యూ సిబ్బంది అక్రమ నిర్మాణం పేరిట చేపట్టిన పేదల ఇండ్ల కూల్చివేతలు ఉద్రిక్తతకు దారితీసింది. గత 25 ఏండ్ల గా ఇక్కడే నివాసం ఉంటున్నామని మాకు ఈ చిన్నపాటి రేకుల ఇల్లే జీవనాధారం%గా% ఆటో నడిపించుకుంటూ, కూలి పని చేసుకుని కాలం వెళ్లదీస్తున్నాం. మా ఇంటిని కూల్చొదంటూ బాధితురాలు ఐశ్రత్ బేగం,మొహమ్మద్ గౌస్ ల కుమారుడు షానవాజ్ పెట్రోల్ పోసుకొని..చస్తామంటూ.. హెచ్చరించారు. స్థానిక అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్, కరీం లు మావద్ద రూ. 3లక్షలు డిమాండ్ చేశారని మాకు అంత స్తొమత లేదని కాళ్ళు పట్టుకున్న కనికరించలేదని బాధితులు ఆరోపించారు. డిమాండ్ చేసిన డబ్బులు ఇవ్వలేదన్న కారణంతో మాపై కుట్రపూరితంగా తప్పుడు సమాచారం ఇచ్చి మేడిపల్లి మండల రెవిన్యూ అధికారులను ఉసిగొల్పి నిల్వ నీడ లేకుండా చేయడం దుర్మార్గంమని వాపోయారు. పేదవారిపైనే మీ ప్రతాపమా అంటూ తమకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## విమోచన కాదు..విలీనమే

**హైదరాబాద్:** సెప్టెంబరు 17 తెలంగాణ విలీన దినమేనని.. విముక్తి దినం కాదని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ స్పష్టం చేశారు. కానీ భాజపా వారు దీన్ని ముస్లింలపై సాధించిన విజయంగా చూపడానికి విముక్తి దినంగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నారాయణ విలేకర్లతో మాట్లాడారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించిన తెలంగాణ సాయుధపోరాటంలో నాలుగున్నర వేల మంది చనిపోయారని చెప్పారు. కమ్యూనిస్టుల త్యాగాలను తక్కువచేసి చూపే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పటేల్‌ను ఉపయోగించుకొని కమ్యూనిస్టుల ఉద్యమాన్ని తక్కువగా చూపించే కుట్రను అమలుచేస్తున్నారని ధ్వజమెత్తారు. మగ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో సెప్టెంబరు 11న తెలంగాణ సాయుధపోరాటం ప్రారంభమైన తరుణంలో నిజాం

## బెట్టింగ్ యాప్స్ కేసు

**న్యూఢిల్లీ:** మనీలాండరింగ్ కేసులో నటుడు సోనూసూద్ సహా ఇద్దరు మాజీ క్రికెటర్లకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనెల 22న మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూసూద్ విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో సూచించింది. నిషేధిత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ లావాదేవీల్లో మనీలాండరింగ్‌కు సంబంధించి ఈడీ ఉతప్పను ప్రశ్నించనుంది. ఈ కేసులో ఇప్పటివరకు ముగ్గురు మాజీ క్రికెటర్లకు సమన్లు అందాయి. మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌లను ఇటీవలే ఈడీ ప్రశ్నించింది. ఇదే కేసులో టీఎంసీ మాజీ ఎంపీ, నటి మిమి చక్రవర్తిని ఈడీ సోమవారం విచారించి ఆమె వాగ్మూలం నమోదు చేసింది. బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా మంగళవారం ఈడీ ఎదుట హాజరయ్యారు. నటి ఊర్వశీ రౌతేలా కూడా బెట్టింగ్ యాప్‌నకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆమెకు కూడా నోటీసులు వెళ్లాయి. అక్రమ బెట్టింగ్ యాప్‌లు అనేకమందిని లూటీ-చేసినట్లు- దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది.





## భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడిగా రంగయ్య

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం అబ్దుల్లాపూర్మెట్ మండల అధ్యక్షుడిగా లస్కర్ కూడా గ్రామానికి చెందిన గుండె రంగయ్య నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య నియామక పత్రాన్ని అందజేశారు సంఘం వ్యవహారాలు జాతీయ సంఘం ఆదేశాలను బైలాస్ ప్రకారం నిర్వర్తించాలని ఆదేశించారు, నూతన మండల అధ్యక్షునిగా నియమితులైన గుండె రంగయ్య మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మికుల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు, సంగం బలోపేతానికి కార్మికుల హక్కుల సాధనకు ఉద్యమిస్తానన్నారు తనపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా నియామకానికి కృషి చేసిన సంఘం జాతీయ రాష్ట్ర జిల్లా అధ్యక్షులకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సేవా సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘ నూతన కమిటీ ఎన్నిక

**తొర్రూర్, విశాలభారతి:**



ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తొర్రూర్ డిపో అధ్యక్షులుగా గన్నోజు శ్రీలత, సెక్రటరీగా శనిగరం వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా రీజినల్ అధ్యక్షుడు గొలనకొండ వేణు, కార్యదర్శి మాదారపు సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు స్థానిక తొర్రూరు పట్టణంలో ఎన్నికలు జరిగాయి. ముఖ్య సలహాదారులుగా టీఐ శ్రీ సుదగాని మల్లికార్జున్, ఏడీసీలు దీకొండ వెంకటయ్య, బండారి వీరస్వామి, ఎం కే. రావు, గడ్డల రమేష్, డిపో అధ్యక్షులుగా కండక్టర్ గన్నోజు శ్రీలత, సెక్రటరీగా డ్రైవర్ శనిగరం వెంకన్నను వరంగల్ రీజియన్ జిల్లా కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ. నిరంజన్ ఆదేశానుసారం హర్షాధ్వనుల మధ్య ప్రకటించింది. వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిట్యాల వనజ, వర్దెల్లి యాకయ్య, ఉపాధ్యక్షులుగా సింగారపు యాకన్న, చింతం రమేష్ కుమార్, గ్యారేజీ సెక్రటరీగా గట్టు భాస్కర్, జాయింట్ సెక్రటరీలు రావుల సత్తయ్య, పసులేటి నిర్మల, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శ్రీరాముల స్వప్న, మేడి రాజు, సహాయ కార్యదర్శి టి. ధనుంజయ్, ప్రచార కార్యదర్శి ఆర్. కవిత, మీడియా కార్యదర్శి మారిపెల్లి గోపి, కోశాధికారి కమ్మగాని సంపత్ కుమార్ మరియు కమిటీ మెంబర్లుగా ఎం. వెంకన్న, జేకే. చారీ, ఏ. రవీందర్, జి. ఉమ, వి. రాజేశ్వరి, ఏ. విశ్వతేజ, కే. అరవింద్, జే. మాధవి, ఎన్. సతీష్, పి. సుధీర్ తదితరులు ఎన్నికైనట్లు వేణు, సాంబయ్య తెలిపారు.



## అమరుల ఆశయాలను కొనసాగిద్దాం

### సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరుల ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరుగుతున్న సాయుధ పోరాట వారోత్సవా.లలో భాగంగా కుంట్లూర్, రాజీవ్ గృహకల్ప శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుంట్లూరులో ఆందోజు రవీంద్ర చారి పార్టీ జెండాను, రాజీవ్ గృహకల్పలో ముత్యాల యాదిరెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్,మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మెట్టు మండల సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, కుంట్లూరు శాఖ కార్యదర్శి బిచ్చు నాయక్, రాజీవ్ గృహకల్ప శాఖ కార్యదర్శి డోల రాములు, వినోద్ నాయక్, అశోక్, యాదయ్య రామ్ రెడ్డి, కొండల్ రెడ్డి, పద్మ, లింగస్వామి, సైదుల్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## విమోచనపై మాటమార్చిన నేతలు

సెప్టెంబర్ 17ను విమోచన దినంగా జరుపుకోవడం తెలంగాణ సాయుధ పోరాటాన్ని గౌరవించడమేనని మాజీ ఎమ్మెల్సీ, బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అన్నారు. బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా దీనిని విస్మరించిందని అన్నారు. వీరికి కూడా మజ్లిస్ భయం పట్టుకుందన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదనిసంతుష్టీకరణ చర్యలు తారస్థాయికి చేరుకున్నా యనడానికి కూడా ఇదో నిదర్శనమని అన్నారు. ఉమ్మడి ఎపిలో పాలకుల తీరులోనే కెసిఆర్ వ్యవహరించారు. ఇప్పుడు సిఎం రేవంత్ రెడ్డి అలాగే వ్యవహరిస్తున్నారు తప్ప తెలంగాణ వ్యక్తిలాగా వ్యవహరించడంలేదన్నారు. తెలంగాణ విమోచన దినాన్ని మరచిపోయి మాట్లాడుతున్న వారు గతంలో ఏం మాట్లాడారో గుర్తుకు తెచ్చుకుంటే మంచిదని రామచంద్రరావు అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో విమోనోత్సవాలను జరపాలని డిమాండ్ చేసిన వారు, అధికారంలోకి రాగానే మాట మార్చడం తెలంగాణ ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే వరకు ఉద్యమాలు చేపట్టామని అన్నారు. చివరకు కేంద్రం ముందుకు రావడంతో విధిలేకనే ఉత్సవాల నిర్వహణకు ముందుకు వచ్చారని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ అమరవీరుల త్యాగాలు వృథా అవుతున్నాయని, వాటి గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరముందని చెప్పారు. అమరుల జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా చేసి నేటి యువతకు తెలియ జెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పారు. అధికారంలోకి రాగానే విమోచనా దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్న సీఎం కేసీఆర్ మజ్లిస్ పార్టీకి భయపడి మాట మార్చారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస ఆయన దారిలోనే నడుస్తోందని,. ఇలాంటి చర్యలను బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. ప్రజలను చెట్టుకు కట్టేసి కాల్చడం, మహిళలపై అత్యాచారాలు చేసి బంగారాన్ని, ధనం, ధాన్యాన్ని లూటీ చేయడం వంటి ఘటనలు, రజాకార్ల ఆకృత్యాల గురించి నేటి తరానికి తెలియాల్సి ఉందన్నారు. నిర్మల్‌లో ఆ ప్రాంతంలో నిజాం రాక్షస పాలనకు అడుగడుగునా అడ్డుపడుతున్న రాంజీ గోండు, ఆయన అనుచరులు వెయ్యిమందిని మర్రి చెట్టుకు ఉరితీసిన నిజాం దుర్మార్గాల గురించి కూడా తెలంగాణ విద్యార్థులకు తెలవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే నాటి హైదరాబాద్ సంస్థానంలోని ప్రాంతాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా చరిత్రను తెలియచేయాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయి పది సంవత్సరాలు గడిచినా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకునేందుకు ఇష్టపడటం లేదు. ఇతర రాజకీయ పార్టీలు కూడా విమోచన దినాన్ని జరుపుకునే విషయంలో అర్థంలేని ప్రకటనలు చేస్తున్నాయి. నిజాంకు వ్యతిరేకంగా చాలా మంది ముస్లింలు కూడా పోరాడారని అన్నారు. నిజాంకు కంటిమీద కునుకులేకుండా చేసిన షోయబుల్లాఖాన్‌ను రజాకార్లే క్రూరాతిక్రూరంగా చంపించిన సంగతిని మనం గుర్తుచేసుకోవాలన్నారు..

# గుర్తింపు లేని నకిలీ డాక్టర్ల దందా

### ప్రజల ప్రాణాలతో చెలగాటం

### అధికారుల నిర్లక్ష్యం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



ఎంబీబీఎస్ అర్హతలు లేని వారు తాము "డాక్టర్లు" అని చెప్పుకుంటూ వైద్య సేవలు అందిస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని వీరి క్లినిక్స్‌లో జ్వరాలు, శ్వాసకోశ సమస్యలు, ఇంజెక్షన్లు, ప్రిస్క్రిప్షన్లు ఇస్తూ ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారు.

**నకిలీ డాక్టర్ల పెరుగుదల..**

వైద్య శిక్షణ లేకుండా ఆర్ యం పి, పీ ఎం పీ పేర్లతో అనధికారికంగా క్లినిక్స్ నడపడం విస్తరిస్తోంది. వీరికి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకపోయినా, వైద్యుల వేషంలో మందులు వ్రాయడం, శస్త్రచికిత్సలు చేయడం కూడా జరుగుతోంది.

**ప్రజల ఆరోగ్యానికి ముప్పు..**

తప్పుడు మందుల మోతాదు, సరైన నిర్ధారణ లేకపోవడం వల్ల చిన్న వ్యాధులు పెద్దవిగా మారే ప్రమాదం ఉంది వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి నకిలీ వైద్యుల వద్ద చికిత్స చేయించుకోవడం వల్ల రోగులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. యాంటీబయోటిక్ దుర్వినియోగం వల్ల డ్రగ్ రెసిస్టెన్స్ పెరుగుతోంది. ఇది భవిష్యత్తులో మరింత ప్రమాదకరం.

**స్థానిక ప్రజల ఆవేదన..**

పేద ప్రజలు తక్కువ ఖర్చు కోసం ఈ నకిలీ వైద్యుల దగ్గరకి వెళ్తున్నారు. కానీ చివరికి పెద్ద ఆసుపత్రులకెళ్లి ప్రాణాలను రక్షించుకోవాల్సి వస్తోంది. అధికారులు ఎందుకు చూడటం లేదో అర్థం కావడం లేదు.

**అధికారుల నిర్లక్ష్యం..**

ఆరోగ్య శాఖ, జి హెచ్ యం సి, పోలీసు విభాగం అధికారులు ఈ అక్రమ దందా గురించి తెలుసుకున్నా కూడా పెద్దగా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. రాజకీయ ఆశ్రయం, లంచాల కారణంగానే వీరు నిర్భయంగా పనిచేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

**ప్రజల డిమాండ్..**

ప్రజలు ఇప్పుడు ప్రభుత్వం నేరుగా జోక్యం చేసుకుని నకిలీ డాక్టర్ల క్లినిక్స్‌పై రైడ్లు నిర్వహించి మూసివేయాలి, యం బి బి ఎస్ అర్హతలు లేని వారిని వైద్య వృత్తి నుండి దూరం చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను విచారించాలి అని కోరారు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని డిమాండ్ చేస్తున్నారు.

## నర్సాపురంలో నూతన కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడి సన్మానం



### ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరు

**వలిగొండ, విశాలభారతి:**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నర్సాపురం గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా ఎన్నికైన కావటి నరేష్‌ను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి కూడా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కూరెళ్ళ దేవేందర్, యువజన నాయకుడు కావటి మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, "గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడం, ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయడం నూతనంగా ఎన్నికైన గ్రామ నాయకుల ప్రధాన బాధ్యత" అని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో గ్రామ అధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన కావటి నరేష్, "పార్టీ కార్యకర్తల కష్టసుఖాలలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తాను" అని అన్నారు. కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మట్టిపెల్లి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కుల వెంకన్న, పీసర్ల వెంకటరెడ్డి, వెంకటయ్య, ఏ.ఉప్పలయ్య, కె.లింగస్వామి, ఎం.యాదయ్య తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి పోషణ అందించడమే లక్ష్యం



**తొర్రూరు, విశాలభారతి:**

ఐదేండ్లలోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో మంచి పోషణ, సమగ్ర విద్య అందించడమే లక్ష్యమని సిడిపిఓ కె.కమలాదేవి తెలిపారు. తొర్రూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లకు పోషన్ బీ%-% పడాయి బీ పేరిట మంగళవారం డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్ లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో తొర్రూరు,పెద్దవంగర,నెల్లికుదురు మండలాల అంగన్వాడీ టీచర్లకు పోషణ, చిన్నారులకు ప్రాథమిక విద్య, బోధనలో వినూత్న పద్ధతులు, పోషణ ట్రాకర్ యాప్ వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, ఐదేండ్లలోపు పిల్లలు అంగన్?వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల ఎదుగుదల, మహిళల ఆరోగ్యానికి అంగన్వాడీ కేంద్రాలు భరోసాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారంతో చిన్నారులు,గర్భిణులు,బాలింతల ఆరోగ్యం మెరుగు పడుతుందని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవడం వల్ల వారి ఆరోగ్యం బాగుపడుతుందన్నారు. కార్యక్రమంలో ఏ సిడిపిఓ సంకీర్తన, సూపర్వైజర్లు మల్లీశ్వరి , శ్రీదేవి , గౌసియా, సునీత, శోభ, నాగమణి, బ్లాక్ కోఆర్డినేటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా విమోచన దినోత్సవంలో పాల్గొనాలి

### బీజేపీ రాష్ట్ర నాయకులు వై.ఎస్.ఆర్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలిగించిన సెప్టెంబర్ 17వ తేదీని అధికారికంగా విమోచన దినోత్సవంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని సిపిఐ నాయకులు, వై.ఎస్.ఆర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు ఒక వర్గం మనోభావాల పేరుతో ఈ చారిత్రాత్మక రోజును విస్మరించడం దుర్మార్గమని ఆయన తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో "విమోచన దినోత్సవం"ను ఆంధ్ర పాలకులు పట్టించుకోలేదని, అలానే పదేళ్లపాటు కేసీఆర్ పాలనలో కూడా అదే నిర్లక్ష్యం కొనసాగిందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ ఈ వేడుకలను నిర్వహించకపోవడం, తెలంగాణ ప్రజల పోరాట చరిత్రను అవమానించడమేనని వై.ఎస్.ఆర్ పేర్కొన్నారు. గతంలో నిజాం రాజ్యంలో భాగమైన కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రాంతాల్లో సెప్టెంబర్ 17ను అధికారికంగా జరుపుకుంటున్నప్పటికీ, తెలంగాణలో మాత్రం దానిని విస్మరించడం అప్రజాస్వామికమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ "తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఎగురవేస్తాం. ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా సెప్టెంబర్ 17ని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటాం" అని స్పష్టం చేశారు.



## మహిళ దారుణ హత్య

### దర్యాప్తు చేస్తున్న చర్లపల్లి పోలీసులు

**చర్లపల్లి, విశాలభారతి:**

మట్టు పెట్టి, మూటకట్టి ఓ మహిళను దారుణంగా హతమార్చి వదిలి వెళ్లారు గుర్తు తెలియని వ్యక్తులు. ఈ దారుణ ఘటన చర్లపల్లి పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. కుషాయిగూడ ఏసీపి వై. వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. మంగళవారం మధ్యాహ్నం సమయంలో చర్లపల్లి రైల్వేస్టేషన్ పార్కింగ్ ఏరియాలో ఓ సంచి నుండి దుర్వాసన రావడంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న చర్లపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆ సంచిని ఓపెన్ చేసి చూశారు. సంచిలో గుర్తుపట్టకుండా, కుళ్లిపోయిన ఓ మహిళ మృత దేహం కనిపించింది. వెంటనే క్లూస్ టీ కి సమాచారం అందించి దర్యాప్తు ప్రారంభించామని, పంచనామ నిర్వహించి పోస్ట్ మార్టం నిమిత్తం డెడ్ బాడిని గాంధీ హాస్పిటల్ కి తరలించామని, రిపోర్ట్ రాగానే చనిపోయిన మహిళ ఎవరు అనేది తెలిస్తే, హత్యకు ఎవరు పాల్పడ్డారు అనే కోణంలో, రైల్వే స్టేషన్ లోని సీసీ కెమేరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నామని ఏసీపి వెంకట్ రెడ్డి తెలిపారు.